పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


తుర్కపల్లి : రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్యమహేందర్ రెడ్డి, తహసీల్దార్ దేశ్య నాయక్, చాడ బాస్కర్ రెడ్డి, బాబు, సోన్నాయిల రఘు, ఎరుకల వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్, బాస్కర్ నాయక్, మోహన్‌బాబు, నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

బొమ్మలరామారం : కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలబెడతానన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అదేవిధంగా ఖాజీపేటలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసి సోలీపేట్ చెరువు అలుగుకు పూజలు చేశారు. రంగాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురికి నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కర్‌రావు, ఆర్‌డీవో కృష్ణారెడ్డి, జెడ్పీ సీఈఓ శోభరాణి, డీఆర్‌డీవో నాగిరెడ్డి, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఎంఆర్ఐ వెంకట రెడ్డి, ఎంపీవో మాళిని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బైసు రాజేష్, డైరెక్టర్లు దౌవొట్టి చంద్ర శేఖర్, శ్రీను నాయక్, మల్లేష్, శ్రీరాములు నాయక్, మధు సూధన్ రెడ్డి, చీర సత్యనారయణ,ముద్దం శ్రీకాంత్ రెడ్డి,రామిడి జంగారెడ్డి,ఎనగండ్ల సుధాకర్, శ్రీకాంత్, శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, బాసారం బాబు పాల్గొన్నారు.

బడగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

రాజాపేట : బడగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం రాజాపేట మండలంలోని సోమారం గ్రామంలో పల్లపు సుశీల నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. పల్లపు సుశీలకు నూతన వస్త్రాలు, యాట పిల్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అర్హులైందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందజేస్తామన్నారు. అంతకు ముందు గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల, తహసిల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బుడిగె పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు శీలం జగన్‌మోహన్‌రెడ్డి, యాకూబ్, భాగ్యమ్మ, సిద్ధిరాజు, సిద్ధిరాంరెడ్డి, నారెడ్డి కమలాకర్‌రెడ్డి, చిన్నం సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

నానో యూరియాపై అవగాహన

యాదగిరిగుట్ట: నానో యూరియా వాడకంతో అధిక దిగుబడి వస్తుందని ఏడీఏ శాంతి నిర్మల అన్నారు. శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయంలో నానో యూరియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానో యూరియా తక్కువ మోతాదులో ఎక్కువ ప్రభావం ఉంటుందన్నారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట వ్యవసాయాధికారి సుధారాణి, ఏఈవోలు విరన్, ప్రణవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిమిర్యాల గ్రామంలో శుక్రవారం వ్యవశాఖ ఆధ్వర్యంలో నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో వర్షితరెడ్డి, ఏఈఓలు సైదులు, నవ్య, అనురాధ, రైతు చెన్నారెడ్డి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన


డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను శుక్రవారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రామలింగం , మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

24న రౌండ్ టేబుల్ సమావేశం

భువనగిరిటౌన్ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బిహార్‌లో లక్షలాది ఓట్లను జాబితానుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 24న భువనగిరి పట్టణంలోని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ సర్కార్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని తనకు తొత్తుగా మార్చుకుందన్నారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ లతీఫ్, షేక్ మీర్, యూసుఫ్ అలీ, ముక్తార్ హుస్సేన్, జహీర్, ఎండీ ఇలియాస్, ఎండీ సైఫ్, మహబూబ్ సాజిద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుల పంపిణీ

మోటకొండూర్ : మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడీకార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ జయసుధ హరిశంకర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురకుల పాఠశాలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఎంఈఓ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమాంలో పలువురు పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఏరియా ఆస్పత్రి వరకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేదయంతో పాటు డీటీఆర్ మార్పు చేసే పనుల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బస్టాండ్, ప్రిన్స్ కార్నర్, ఏరియా ఆస్పత్రి, మీనానగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సర్వీస్‌లను కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాలలో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న మరమ్మతుల కారణంగా శనివారం చౌటుప్పల్‌తో పాటు అంకిరెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఏఈ రాజుల సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

భీమలింగం కాలువ పరిశీలన

వలిగొండ : మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలోని భీమలింగం కాలువను శుక్రవారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ మాట్లాడుతూ భీమలింగం కాల్వపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సాయి నగర్ కాలనీ నుంచి మార్కెట్ యార్డ్ వరకు పారుతున్న కాలువకు ఇరువైపులా గోడల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, గర్దాసు నరసింహ, శ్రీశైలం రెడ్డి, సత్తయ్య,వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల తయారీ పరిశీలన


ఆలేరులో మట్టి గణపతి విగ్రహాల తయారీని పరిశీలిస్తున్న వంగపల్లి ఆంజనేయులు

ఆలేరు : వినాయక చవితిని పురస్కరించుకు ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి ఆంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన ఆలేరులో మట్టి గణపతి విగ్రహాల తయారీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో వెయ్యి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సముద్రాల కుమార్, తాటికొండ ఉపేందర్, నాగబండి జగదీష్, పుసుపునూరి వీరేశం, గంప శ్రీమాన్,రావుల రవీందర్‌రెడ్డి,ఐత వెంకటేష్, సముద్రాల సత్యం, ఉపేందర్,సరాబు సంతోష్, చొప్పదండి శ్రీధర్ పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

భువనగిరిటౌన్ : గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. భువనగిరి నుంచి గజ్వేల్, ప్రజ్ఞాపూర్, సిద్దిపేట వెళ్లే రోడ్డుపై శుక్రవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, వంశీ, చింటు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

భువనగిరి పట్టణ కేంద్రంలోని రాంనగర్ వద్ద గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, నాయకులు మద్దె బోయిన సుందరయ్య, బాబురావు, అక్బర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు(ఎం): ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ఐ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందచేశారు. అంతకుముందు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న బునాదిగానికాల్వను పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీబస్సు సౌకర్యం కల్పించాలని, సర్వే నంబర్ 713లో భూమి కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, రాగటి మత్స్యగిరి, నాయకులు లోడి వెంకటయ్య, పరకాల రాంబాబు, డాక్టర్ అంబటి రాజు, గడ్డం స్వామి, ఎండీ అబ్బాస్, మేడి సాగర్ పాల్గొన్నారు.

పల్లెల్లో ఉపాధిహామీ పనుల జాతర


రామన్నపేట : కక్కిరేణిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట, వంగపల్లి, బాహుపేట, మల్లిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఉపాధిహామీ పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలు నిర్వహించి ఉపాధిహామీ పనుల వివరాలను తెలిపారు. ఆయా గ్రామాల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో ఈజీఎస్ పనులను ఎక్కువ చేసిన మల్టీపర్పస్ వర్కర్‌లకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లను సన్మానించారు. మహబూబ్‌పేటలో గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మండలంలో 130 పనులకు గాను, రూ.60 లక్షల నిధులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఈజీఎస్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పనుల జాతరపై గ్రామసభలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం పశువుల పాకలు, కోళ్ల ఫారాల షెడ్, నాడెపు కంపోస్టు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జె. రాములు నాయక్ మాట్లాడుతూ మండలంలో 25 పశువుల పాకలు, 5 కోళ్ల షెడ్‌ల నిర్మాణం, 3 గొర్రె, మేకల షెడ్లు, 10 నాడెపు కంపోస్టు యూనిట్లు, 81 ఇంకుడు గుంతలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్‌రావు, ఏపీఓ ఇమాన్యూవల్, కార్యదర్శులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉపాధిహామీ పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి రాబోయే పనులు.. చేపట్టబోయే పనలను ప్రకటించి ప్రొసిడింగ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, ఏపీఓ వెంకన్న పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక ఆధికారి జగన్నాధ రావు, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ, ఏపీఓ పరుశురాం, ఎంపీఓ కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలో శుక్రవారం పనులు జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్ర భవనం, పంచాయతీ కార్యాలయ ప్రహరీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నర్సింహారావు, కిషన్, లోడే యాదయ్య, గడ్డం రవి, యాదయ్య, బెల్లంకొండ శంకరయ్య, భిక్షం, ఖాలేఖ్, గడ్డం మల్లయ్య, మంచాల యేసు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని ములకలపల్లి గ్రామంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, ఎంపీఓ డి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి కూరెళ్ల నాగరాజు పాల్గొన్నారు.

మోత్కూర్ : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్దన్ రెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి, ఆకవరం లక్ష్మణాచారి , జాఫర్, ఫీల్డ్ అసిస్టెంట్ కంచర్ల సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ముశిపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏపీఓ కరుణాకర్, కవితలు సులోచన జయమ్మ పాపిరెడ్డి శివరాజ్ సుదర్శన్ మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని వర్తక సంఘం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొబ్బల ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడిగా చెరుకు విష్ణు, ప్రధాన కార్యదర్శిగా పైళ్ల దామోదర్‌రెడ్డి, కార్యదర్శిగా శివకుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా బూడిద శేఖర్ ఎన్నికయ్యారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

చౌటుప్పల్ : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సమావేశంలో నాయకులు దూడల భిక్షంగౌడ్, జంగయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కట్ట కృష్ణ, వెంకటేశం ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

సంస్థాన్ నారాయణపురం : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న నిరసన ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర వీరారెడ్డి, బచ్చనబోయిన దేవందర్, జక్కలి రాజు, భాస్కర్ నర్సింహ, వంగరి రఘు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

రామన్నపేట : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కుకుడాల మహేందర్‌రెడ్డి, కొండ మల్లేశం పాల్గొన్నారు.

రోడ్లపై పశువులు సంచరిస్తే గోశాలకు తరలిస్తాం

భువనగిరిటౌన్ : రోడ్లపై పశువులు సంచరిస్తే గోశాలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నారు. పట్టణంలోని రోడ్లుపైన సంచరిస్తున్న పశువులను శుక్రవారం మున్సిపల్ అధికారులు పట్టణ శివారులోని గో శాలకు తరలించారు. అనంతరం పశువులకు సంబంధించి యజమానులకు జరిమానా విధించి పశువులను అందించారు.

ఎల్లమ్మ దేవాలయంలో దోపిడీని అరికట్టాలి

భువనగిరి: పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కోరుతూ ఓ ట్రాన్స్‌జెండర్ మాట్లాడిన వీడియో శుక్రవారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. భువనగిరిలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేసి బియ్యం పోసేందుకు రూ. 500లు వసూలు చేస్తున్నారని ఆరోపించింది. ఆలయంలో దోపిడిని అరికట్టాలని అమార్యదగా ప్రవర్తిస్తున్న వారి పై చర్య తీసుకోవాలని వీడియోలో కోరింది.

28 నుంచి క్రీడా పోటీలు

ఆలేరు: ఈ నెల 28,29,30 తేదీల్లో క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఎర్ర లక్ష్మి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని విద్యావనరుల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసఫ్,రీటాతోపాటు వివిధ పాఠశాలల పీడీలు,పీఈటీలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల 28, 29తేదీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 69వ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ కొత్త మహాదేవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన స్కూల్ గేమ్స్ నిర్వాహణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు జెట్ట రవీందర్, రామాంజమ్మ, స్వప్న పాల్గొన్నారు.

ఐడీ కార్డుల పంపిణీ

మోటకొండూర్ : మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడీకార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ జయసుధ హరిశంకర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు వినతి

అడ్డగూడూరు : మండల వైద్యాధికారిని నియమించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుకవారం డీఎంహెచ్ఓ మనోహర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ , పీఏసీఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు , కుమారస్వామి, అనంచారి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి


ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్


చౌటుప్పల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఓటీ అడిషనల్ డీసీపీ సంద్యాల నరసింహారెడ్డి

ఆలేరురూరల్ : గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా సమన్వయం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ యాలాద్రి, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమినర్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి : ఎస్‌ఓటీ అడిషనల్ డీసీపీ

చౌటుప్పల్: గణేష్ నవరాత్రోత్సవాల్లో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్‌ఓటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహా రెడ్డి అన్నారు. పట్టణం కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ నిమజ్జన ఊరేగింపులో డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్య తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సీఐ జి.మన్మధకుమార్, కమిషనర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్సైలు యాదగిరి, కృష్ణమాల్, రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, అజయ్‌భార్గవ్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం గణేష్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరా ఏర్పాటు చేయాలన్నారు. మండపం ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజాపేట : గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ అన్నారు.రాజాపేట పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం పీస్ కమిటీ సమావేవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనీల్‌కుమార్, ఆయా మత పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మోటకొండూర్: గణపతి వరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక మండప కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గణపతి ఉత్సవ కమిటీల సభ్యులు, పోలీస్ సిబ్బంది సోమశేఖర్, రవి, శ్రీకాంత్, భూమండ్ల శ్రీనివాస్, జూకంటి మధు, ఎగ్గిడి కృష్ణ, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ తక్యూద్దీన్, మోహన్ బాబు, ప్రసాద్, బాస్కర్‌నాయక్, రాజారాం నాయక్, నిఖిల్ గౌడ్, వెంకటేష్, మహేష్, ఉత్సవ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

గుండాల : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ తేజంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పోలీస్ స్టేషన్‌లో అఖిలపక్షం, ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టొద్దన్నారు. విద్యుత్ సరఫరాకు పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ఏఎస్ఐ ప్రకాష్, సైదులు, జహంగీర్, సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

బీబీనగర్: నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం సీఐ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు , పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్వాడీలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు


చౌటుప్పల్‌లో నిరసన తెలుపుతున్న వ్యాపారులు

భువనగిరిటౌన్ : మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా పట్టణ కేంద్రంలో స్వర్ణకార వ్యాపారస్తులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. దుకాణాలు బంద్ చేసి స్వర్ణకారుల మార్వాడీ హటావో తెలంగాణ బచావో గో బ్యాక్ మార్వాడి.. సేవ్ తెలంగాణ' అంటూ.. నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రచారి, గిరిధరాచారి, శ్రీకాంత్, రాజేష్, నరేష్, మణి, శ్రీనివాస్, లింగం, రాజేష్, మణిందర్ ఉన్నారు.

చౌటుప్పల్ : మార్వాడీ గోబ్యాక్ ఉద్యమానికి ప్రజలంతా సహకరించాలని పలువురు వ్యాపారులు కోరారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం మార్వాడి గోబ్యాక్ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛందంగా దుకాణాలు బంద్ చేశారు. ఈకార్యక్రమంలో కర్నాటి శ్యామ్, తడక నర్సింహ్మా, కొండోజు సంతోష్, ముటకుల్లోజు శ్రవణ్, సంపూర్ణచారి, వెంకటాచారి, భిక్షమాచారి, పాండు శ్రీను, ప్రదీప్, నగేష్, రామాచారి పాల్గొన్నారు.

రామన్నపేట : మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా రామన్నపేటలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహెద్, వనం భిక్షపతి, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, గొరిగె బీరప్ప, రాంబాబు, మల్లేశం, బషీర్, శ్రీనివాస్, ఇనాయతుల్లా పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మార్వాడీలకు వ్యతిరేకంగా శుక్రవారం మండల కేంద్రంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దుకాణాలను బంద్ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకూర్ల యాదయ్య(సూర్య), ఎస్‌కే పాషా, లవకుమార్, గంగపురం సాయి, ఇడకుల ప్రేంచందర్, సురక్షితం, వెంకటేశం, వందనపు రమేష్, శేఖర్, నాగరాజు, రఘు, సత్తయ్య, భిక్షం, రాజయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బల ఇంద్రారెడ్డి, పైళ్ళ దామోదర్‌రెడ్డి, మురారిశెట్టి సందీప్, మురారిశెట్టి శ్రావణ్, కొరె అశోక్, సతీష్, దాచ రమేష్, శేఖర్, రంగ శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా శుక్రవారం స్థానిక స్వర్ణకారులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రమణ, బ్రహ్మానందసాగర్, లక్ష్మణచారి, వేణు, సత్యనారాయణ, వెంకటాచారి పాల్గొన్నారు.

మోత్కూర్: మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక వ్యాపారులు నిరసన ర్యాలీని చేపట్టారు. నిరసన తెలుపుతున్న వ్యాపారులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, నాయకులు పాల్గొన్నారు.

మద్యం పాలసీని సవరించాలి

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 మద్యం పాలసీని సవరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలగోని జయరాములు కోరారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం షాపుల కేటాయింపులో గీత కార్మికులకు 25శాతం రిజర్వేషన్ కల్పించాలని..డిపాజిట్ లేకుండా మండలం యూనిట్‌గా కల్లుగీత కార్మిక సొసైటీలకు లాటరీ పద్ధతిలో షాపులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, కూనూరు మల్లేశం, మునుకుంట్ల లెనిన్, గంగదేవి అంజయ్య, సుర్వి ఎల్లయ్య, పాలకుర్ల యాదయ్య, పల్సర్ కనకయ్య, ఆకిడి శ్రీనివాస్, పాలకుర్ల అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

షోయబ్ ఉల్లాఖాన్‌కు నివాళి


షోయబ్ ఉల్లాఖాన్‌కు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్టు షోయబ్ ఉల్లా ఖాన్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ సుజావుద్దీన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బట్టు రాంచంద్రయ్య, కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాష, ఇబ్రహీం బియబాని, బైరపాక సిరిల్, షేక్ రషీద్, సభ్యులు జమాల్, షరీఫ్, సైఫుల్లా పాల్గొన్నారు.

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలభిషేకం


మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : భువనగిరి ఖిలా పై రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఖిలా అభివృద్ధికి స్వదేశీ దర్శన్ 3.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 56 కోట్లు విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌గౌడఖ, మేడి కోటేష్, రామకృష్ణ, నర్సింహ్మారావు, సురేష్‌రెడ్డి, నర్సింహచారి, కృష్ణచారి, వెంకట్ పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరందించాలి

భువనగిరి : గచ్చుబావి వద్ద రోడ్డు కటింగ్ చేసి బస్వాపురం రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగు నీరందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చ్చుబావి వద్ద బస్వాపురం ప్రాజెక్టు నుంచి కాల్వ ద్వారా నీరు వెళ్లేందుకు జరుగుతున్న జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసే ప్రదేశాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, సిలివేరు ఎల్లయ్య, పోషయ్య, రైతులు ఉన్నారు.

వార్డెన్ పోస్టు భర్తీ చేయాలి

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టు భర్తీ చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన వసతి గృహాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైసొల్ల నరేందర్, సాయి, వినయ్, ఫాతిమా, భవాని, చందు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ పావని అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి, మహబూబ్‌పేట, సైదాపురం, బాహుపేట, లప్పానాయక్ తండా,వంగపల్లి, రామాజీపేట గ్రామాల్లో గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. సైదాపురంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్లు, ఆశావర్కర్‌లు,పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.